ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ. 24.01.2026 సమయం. 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. వైద్య, ఐటీ వంటి కీలక రంగాల్లో దేశ యువత ప్రపంచాన్ని శాసిస్తోందనీ కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు.

2. టీ హబ్ ను స్టార్టప్ కేంద్రంగా కొనసాగించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

3. షో రూమ్ లోనే వాహనాల రిజిస్ట్రేషన్ చేసుకునేలా రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 'డీలర్ పాయింట్ రిజిస్ట్రేషన్' విధానం ఈ రోజు నుంచి అమల్లోకి వచ్చింది.

4. ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా జాతీయ బాలిక దినోత్సవం జరుపుకుంటున్నారు.

---

**Rojgar Mela Kishanreddy:**

వైద్య, ఐటీ వంటి కీలక రంగాల్లో దేశ యువత ప్రపంచాన్ని శాసిస్తోందనీ కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ చంద్రాయణ గుట్టలోని CRPF గ్రూప్ సెంటర్ లో ఈరోజు నిర్వహించిన 18వ రోజ్‌గార్ మేళాలో కేంద్రమంత్రి పాల్గొని పలువురికి నియామక పత్రాలు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

**బైట్ - (kishanreddy on digital and economy)**

కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో నియామక ప్రక్రియల్లో ఆలస్యం కాకుండా ప్రధానమంత్రి స్వయంగా దృష్టి పెట్టి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారనీ, ఇది 18వ రోజ్ గార్ మేళా అని కిషన్ రెడ్డి చెప్పారు. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యంగా ముందుకెళ్తున్నామని అన్నారు. 18వ

రోజ్‌గార్ మేళాలో భాగంగా డిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్న కార్యక్రమంతో పాటు దేశ వ్యాప్తంగా ఒకేసారి 45 ప్రాంతాల్లో నిర్వహించిన కార్యక్రమాలలో కేంద్ర ప్రభుత్వ శాఖలు, విభాగాలు, సంస్థల్లో కొత్తగా ఎంపికైన 61 వేల మందికి పైగా యువతకు నియామక పత్రాలను అందించారు. ఈ కార్యక్రమాలన్నీ వర్చువల్ గా నిర్వహించారు.

**GS**

-----------------------------

**రోజ్‌గార్ మేళా**

హకింపేట నేషనల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ అకాడమీ( NISA) వేదికగా జరిగిన 18వ రోజ్‌గర్ మేళాలో కేంద్ర మంత్రి బండి సంజయ్ ముఖ్యఅతిథిగా పాల్గొని, నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. యువతకు భరోసా కల్పించడమే ప్రధానమంత్రి మోదీ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఇప్పటివరకు 11 లక్షలకు పైగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని, ఇవాళ ఒక్కరోజే 61 వేల మందికి నియామక పత్రాలు ఇస్తున్నామన్నారు. కొత్తగా ఎంపికైన వారు కేవలం జీతం కోసం కాకుండా.. దేశం, సమాజం కోసం బాధ్యతగా విధులు నిర్వహించాలని పిలుపునిచ్చారు. అవినీతి లేని పాలనతో భారత్‌ను ఆర్థికంగా నాలుగో స్థానానికి చేర్చిన మోదీ, 2047 నాటికి వికసిత భారత్ ద్వారా దేశాన్ని అగ్రగామిగా నిలిపే లక్ష్యంతో ముందుకెళ్తున్నారని కొనియాడారు.

**బైట్ బండి సంజయ్**

**( HYD -PTC)**

-----------------------------

**టీ హబ్ - సీఎం**

టీ హబ్ ను స్టార్టప్ కేంద్రంగా కొనసాగించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అద్దె భవనాల్లో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలను టీ హబ్‌కు మారుస్తున్నట్లు వస్తున్న వార్తలపై ముఖ్యమంత్రి స్పందించారు. అమెరికా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుకు ఫోన్ చేసి మాట్లాడారు. అద్దె భవనాల్లో ఉన్న

ప్రభుత్వ కార్యాలయాలను  అందుబాటులో ఉన్న ఇతర ప్రభుత్వ భవనాలకు మార్చాలని సూచించారు. టీ హబ్‌ను ప్రత్యేక స్టార్టప్ ల కేంద్రంగానే గుర్తించాలని చెప్పారు.  ఇంక్యుబేటర్‌గా, ఇన్నోవేషన్ క్యాటలిస్ట్‌గా స్టార్టప్‌లకు కేంద్రంగా ఏర్పాటు చేసిన టీ హబ్ లో ఇతర కార్యాలయాలు ఉండకూడదని, అలాంటి ఆలోచనలుంటే విరమించుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

**జీఎస్**

-------------------------------

**మన్ కీ బాత్**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం రేపు ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారం అవుతుంది. ఇది ప్రతినెలా ప్రసారమయ్యే రేడియో కార్యక్రమంలో 130వ సంచిక. కాగా, ఈ కార్యక్రమం ఆకాశవాణి, దూరదర్శన్ మొత్తం నెట్వర్క్, AIR న్యూస్ వెబ్సైట్, కేంద్ర సమాచార, ప్రసార శాఖ YouTube ఛానెళ్లలో కూడా ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. హిందీ ప్రసంగం ముగిసిన వెంటనే తెలుగు అనువాదం ప్రసారం అవుతుంది. తిరిగి రాత్రి 8 గంటలకు తెలుగు అనువాదం పున:ప్రసారం అవుతుంది.

**NSD**

--------------------------------

**మావోయిస్టులు**

జార్ఖండ్ లోని పశ్చిమ సింగ్‌భూమ్ జిల్లా సరండా అటవీ ప్రాంతంలో కొనసాగుతున్న వామపక్ష తీవ్రవాద  వ్యతిరేక ఆపరేషన్‌లో మృతుల సంఖ్య 17కు పెరిగినట్లు పోలీసు వర్గాలు తెలిపాయి.

**NSD**

------------------------

**ARRIVE.. ALIVE..**

ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ ప్రమాదాల బారిన పడకుండా ఉండాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ  శబరీష్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన "అరైవ్ అలైవ్" అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ...

**బైట్ ఎస్పీ శబరీష్**

**పీటీసీ – మహబూబాబాద్**

------------------------------------

**డీలర్ పాయింట్ రిజస్ట్రేషన్**

వాహనాల రిజిస్ట్రేషన్లకు సంబంధించిన నూతన విధానం డీలర్ పాయింట్ రిజస్ట్రేషన్' ఈ రోజు నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమల్లోకి వచ్చింది.  వాహనదారులకు మరింత సౌలభ్యం కల్పించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 8న విధానపరమైన నిర్ణయం తీసుకోగా, అధికారులు సంబంధిత సాఫ్ట్‌వేర్‌ను రూపొందించి కార్యాచరణకు శ్రీకారం చుట్టారు. ఇకపై, వాహనం కొన్న షో రూమ్ లోనే డాక్యుమెంట్లు అప్ లోడ్ చేసి అక్కడికక్కడే నెంబర్ పొందవచ్చు.  ఈ కొత్త విధానంతో వాహన కొనుగోలుదారులకు సమయం ఆదా కానుంది. రిజిస్ట్రేషన్ కోసం రవాణాశాఖ కార్యాలయానికి వెళ్లాల్సిన వ్యయప్రయాసలు ఉండవు. వాహనం విక్రయించిన డీలరే శాశ్వత రిజిస్ట్రేషన్ కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేస్తారు. రవాణాశాఖ అధికారులు ఆన్‌లైన్‌లో పరిశీలించి నిర్ణయం తీసుకుంటారు. ఉదయం కొనుగోలు చేసిన వాహనానికి సాయంత్రంలోగా శాశ్వత రిజిస్ట్రేషన్ పూర్తయిపోతుంది.

**డెస్క్**

---------------------------

**బాలిక దినోత్సవం**

నేడు రాష్ట్ర వ్యాప్తంగా జాతీయ బాలిక దినోత్సవం జరుపుకుంటున్నారు.  ప్రతి బాలికకు నాణ్యమైన విద్య, భద్రత, ఆరోగ్యం, సమాన అవకాశాలు అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. నేడు జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా  ముఖ్యమంత్రి ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. బాలికల సాధికారతే

ప్రగతిశీలమైన, సమగ్ర తెలంగాణ నిర్మాణానికి, దేశ భవిష్యత్తుకు కీలకమని ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి బాలిక ఆత్మవిశ్వాసంతో నాయకత్వం వహించే అవకాశాలు కల్పించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ సంకల్పమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

**డెస్క్**

------------------------

**బాలికల**

బాలికలకు తగిన ప్రోత్సాహం లభిస్తే..చదువుతో పాటు కళల పై కూడా పట్టు సాధించే అవకాశం ఉంటుందని, పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిటీ మాచన రఘునందన్ అన్నారు. జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నృత్యం,సాహిత్యం, సంగీతం,ఆర్ట్,వంటి రంగాల్లో.. బాలికల ఆసక్తిని గమనించి,తదనుగుణంగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు.

**జీఎస్**

----------------------

**జాతీయ బాలిక దినోత్సవం**

ప్రభుత్వాలు బాలికలకు అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆసిఫాబాద్ జిల్లా బాలల సంరక్షణ అధికారి మహేష్ అన్నారు. రాజంపేటలో నిర్వహించిన బాలిక దినోత్సవంలో పాల్గొన్నారు.

**పీటీసీ – ఆసిఫాబాద్**

--------------------------

**మంత్రి వివేక్**

సింగరేణి నైని బొగ్గు బ్లాక్ టెండర్ లలో అక్రమాలు జరిగాయని ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణల్లో వాస్తవాలు లేవని గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. మంచిర్యాల జిల్లా చెన్నూరులో మంత్రి మాట్లాడుతూ...

**బైట్ వివేక్ వెంకటస్వామి**

**పీటీసీ - మంచిర్యాల**

----------------------------

**మంత్రి దామోద రాజనర్సింహ**

విద్యా, వైద్య రంగాలకు తమ ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యం కల్పిస్తుందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోద రాజనర్సింహ అన్నారు. ఈరోజు ఉదయం సంగారెడ్డి నివాసంలో మంత్రి మాట్లాడూతూ.... నైపుణ్యాలతో కూడిన విద్యను, మెరుగైన వైద్యాన్ని ప్రతి సామాన్యునికి రాష్ట్రంలో ఉచితంగా అందించేందుకు ప్రభుత్వం బాధ్యత తీసుకుందన్నారు. జిల్లా స్థాయిలో 90 శాతం వైద్య పరమైన చికిత్సలను అందించేందుకు వైద్య రంగాన్ని బలోపేతం చేస్తున్నామన్నారు. సూపర్ స్పెషాలిటీ సేవల కోసం హైదరాబాదు కు వచ్చేలా ప్రజా వైద్యాన్ని పటిష్టం చేస్తున్నమన్నారు. నర్సింగ్ విద్యార్థులు విదేశాలలో సేవలు అందించేందుకు వారికి విదేశీ విద్యలైనా జపానీస్ , జర్మనీ భాషలపై కోచింగ్ ఇస్తున్నామన్నారు.

**పీటీసీ – సంగారెడ్డి**

---------------------------

**మేడారం**

మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతరకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ నెల 28 నుంచి 31 వరకు మేడారం జాతర కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సులను రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జాతర కోసం ఈ రోజు ప్రారంభించనున్నారు.

**డెస్క్**

-----------------------

**TTD**

వారంతం, వరుసగా మూడు రోజులు కావడంతో తిరుమలలో భక్తుల రద్దీ భారీగా పెరిగింది. టోకెన్ లేని భక్తులకు శ్రీవారి దర్శనానికి సుమారు 24 గంటల సమయం డుతోంది. శిలాతోరణం వరకు భక్తులు వేచి ఉన్నారు. నిన్న 69వేలకు పైగా భక్తులు స్వామివారిని

దర్శించుకోగా, 4.12 కోట్ల రూపాయిల హుండీ ఆదాయం వచ్చిందని తిరుమల తిరుపతి దేవస్థానం వెల్లడించింది.

**PN**

-----------------------------